సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్ఎస్ మార్గ్ .బి ., ముంబాయి-400001
ఫోన్ :91 22 2266 0502/ ఫ్యాక్స్ :91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

తేది : 31/05/2021

## బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 లోని సెక్షన్ 56 తో కలిపి, సెక్షన్ 35A క్రింద రూపీ సహకార బ్యాంకు లిమిటెడ్., పూణే పై నిర్దేశాలు - కాలపరిమితి పొడిగింపు

భారతీయ రిజర్వు బ్యాంకు ఫిబ్రవరి 21, 2013 నాటి ఆదేశం UBD.CO.BSD-I/D-28/12.22.2018/2012-13 ప్రకారం, రూపీ సహకార బ్యాంకు లిమిటెడ్., పూణే ను ఫిబ్రవరి 22, 2013 పనివేళల ముగింపునుండి నిర్దేశాల క్రింద ఉంచింది. పైన జారీ చేసిన నిర్దేశాలు సమయానుసారంగా పొడిగింపబడుతూ, చివరిగా మే 31, 2021 వరకు పొడిగింపబడ్డాయి.

2. బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 లోని సెక్షన్ 56 తో కలిపి, సబ్ సెక్షన్ (1), సెక్షన్ 35A క్రింద ఇచ్చిన అధికారాలను వినియోగించుకొని, మే 28, 2021 నాటి ఆదేశం DoR.MON/D10/12.22.218/2021-22 ద్వారా అట్టి నిర్దేశాలు ఆగష్టు 31, 2021 వరకు, సమీక్షకు లోబడి అమలులో వుంటాయని ప్రజలకు తెలియచేయడమైనది.

3. పైన సూచించిన ఆదేశాల యొక్క ఇతర నిబంధనలు మరియు షరతులు మారవు. నిర్దేశాల కాలపరిమితి పొడిగింపును సూచించే ఆదేశం యొక్క నకలు, బ్యాంకు ప్రాంగణంలో ప్రజా వీక్షణార్థం ప్రదర్శించబడినది.

4. పైన పేర్కొన్న నిర్దేశాల పొడిగింపు మరియు/లేదా సవరణలు బ్యాంకు యొక్క ఆర్థిక స్థితిలో గణనీయమైన మెరుగుదల పట్ల భారతీయ రిజర్వ్ బ్యాంకు సంతృప్తికరంగా ఉందని భావించరాదు.

**(యోగేశ్ దయాల్)**

**పత్రికా ప్రకటన: 2021-2022/291**

చీఫ్ జనరల్ మేనేజర్